ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మంగళగిరి పట్టణం, మంగళగిరి రూరల్ మండలాల్లో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళలు బుధవారం సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 43వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 80 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. మహిళల అభ్యున్నతి కోసం, వారి జీవనోపాధి కోసం కృషి చేస్తున్న నారా లోకేష్‌కు కుట్టుమిషన్లు అందుకున్నట్లు లబ్ధిదారులు తెలియజేశారు. నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ మహిళ లందరూ ఏకమై నారా లోకేష్‌ను భారీ మేజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకి దేవి, రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి వింజమూరి ఆషాబాల, నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి పాల్గొన్నారు.

గద్దరన్న జీవితమే ఓ పోరాటం

విశాలాంధ్ర-గుంటూరు : 'అతడు అనేక ప్రజా యుద్ధాలలో ఆరితేరిన యోధుడు' అనే మాటలు ప్రజానౌక దివంగత గద్దర్‌కి అన్వయించడం అతిశయోక్తి కాబోదని, పోరాటమే జీవితం... జీవితమే పోరాటంగా జీవన యానం సాగించిన విప్లవకారుడు గద్దర్ అని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. గద్దర్ జయంతి సందర్భంగా జనసేన పక్షాన నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. మాటలను పాటలుగా కూర్చి, ఆ పాటలనే తూటాలుగా పేర్చి జనం కోసం జనారణ్యంలో యుద్ధమొనరించిన సైనికుడు గద్దర్ అని అన్నారు. ఎప్పుడు కలిసిన తమ్ముడా అంటూ పలకరించే ఆయన పలకరింపు నా గుండెకు చేరువుగా గోచరిస్తుందన్నారు. నీ నాయకత్వం యువతకు నేడు అవసరమని చివరి క్షణాలలో చెప్పిన మాటలు నాలో సదా మారుమోగుతుంటాయని అన్నారు.

క్యాట్ ఒలింపియాడ్ లెవల్-2లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఇటీవల నిర్వహించిన క్యాట్ ఒలింపియాడ్ లెవల్-2 పరీక్షల్లో శ్రీచైతన్య బాపట్ల విద్యార్థులు ప్రతిభ కనపరచినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.అరుంధతి దేవి తెలిపారు. ఈ మేరకు బుధవారం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అభినందన సభ కార్యక్రమంలో శ్రీచైతన్య కళాశాల ఏజీఎం నూతల పాటి అంజయ్య, ప్రిన్సిపల్ అరుంధతీదేవిలు క్యాట్ ఒలింపియాడ్ లెవల్-2లో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్యాట్ ఒలింపియాడ్ లెవల్-2 పరీక్షల్లో 61మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనగా వారిలో ఏ.పల్లవి, కె.కార్తికేయ, జి.జస్వంత్, సీహెచ్.శ్రీకర్ నగదు బహుమతి, మెరిట్ సర్టిఫికెట్స్ అందుకున్నట్లు తెలిపారు. మిగిలిన వారిలో 18 మంది విద్యార్థినీ, విద్యార్థులు గోల్డ్ మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్స్, 31 మంది మెరిట్ సర్టిఫికెట్స్ సాధించినట్లు వెల్లడించారు. ఈ అభినందన సభలో ఆర్ఐ అప్పాజీ, అకడమిక్ కో-ఆర్డినేటర్ గోపీచంద్, డీన్.శివకృష్ణా రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజా కాపునాడు జిల్లా అధ్యక్షులుగా ఎర్రంశెట్టి నాగరాజు

విశాలాంధ్ర-పెదకాకాని : ప్రజా కాపునాడు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎర్రంశెట్టి నాగరాజు నియామకం జరిగింది. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఐకమత్యంగా ఉండాలని, కాపుల అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి రాజకీయ పార్టీ కాపులను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారని మన మందరం ఐకమత్యంగా మన సమస్యల మీద పోరాడి మన కాపు సంఘం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

సామాజిక న్యాయం అంటే ఆ నలుగురు హవాయేనా?



విశాలాంధ్ర-తెనాలి : తెనాలి టీడీపీ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాజీ మంత్రివర్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రా కదలి రా బహిరంగ సభ విజయవంతం చేసిన నాయకులకు, కార్యకర్తలకు ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబు ప్రతి సభకి ప్రజలు భారీఎత్తున తరలివచ్చి మేముసైతం అని మద్దతు తెలియజేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో దళితులను, మైనార్టీలు, ఉద్యోగులను, ప్రజలను, మహిళ లను, విద్యార్థులను, రైతులను, ఏ వర్గాన్ని, ఏ ప్రాంతాన్ని వదలకుండా మోసం చేసి, రాష్ట్రంలోని వనరులతో సహా దోచుకున్నాడని, 70 మంది ఎమ్మెల్యేలు పార్టీ నుండి బయటకు పోతున్నారన్నారు. నవరత్నాలతో పేద ప్రజల జీవితాలను స్థితి గతులను మారుస్తున్నానని చెబుతున్నా, ఒక్కోరత్నం రాలిపోతున్నాయన్నారు. జగన్ పాలనలో ఇసుక దోచుకోవడం, అక్రమ మద్యం, మట్టి దందాలు, గంజాయి, అక్రమ కేసులు అభివృద్ధి చెందాయని అన్నారు. ప్రజాస్వామ్యంలో జగన్ చరిత్రహీనుడుగా మిగిలిపోతాడని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పీఆర్ఎఇ సేవలు ప్రసంశనీయం-ఎమ్మెల్యే సుచరిత

విశాలాంధ్ర-ఫిరంగిపురం: మండల పంచాయతీ రాజ్ శాఖ అధికారి పెరికల జోజిప్ప సేవలు ప్రసంశనీయమని మాజీ హోంశాఖామాత్యులు ప్రత్తిపాడు ఎమ్మెల్యే తాడికొండ సమన్వయ కర్త మేకతోటి సుచరిత ప్రసంశించారు. పంచాయతీరాజ్ శాఖలో 33సంవత్సరాలు ప్రభుత్వం ద్వారా ప్రజలకు సేవలిందించి రిటైర్డు అయిన అసిస్టెంట్ ఇంజనీరు జోజిప్పకు పదవీ విరమణ సందర్భంగా బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో అభినందన సభా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సుచరిత పాల్గొని మాట్లాడుతూ తల్లీదండ్రుల ప్రేమ ఆశీస్సులతో క్రమ శిక్షణతో ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చి ప్రభుత్వ ఉద్యోగం ద్వారా ప్రజలకు అందించిన సేవలు ఎంతో అభినందనీయమన్నారు. మండలంలోని వివిధ గ్రామా లకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వైసీపీ నాయకులు జోజిప్ప దంపతులను పూల మాలలతో, బుక్కేలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ షేక్. షహెలా సర్గీస్, జెడ్పీటీసీ దాసరి కత్తిరేణమ్మ, వైసీపీ మండల అధ్యక్షులు మార్పుల శివరామిరెడ్డి, మైనార్టీ సెల్ నాయకుడు సైయ్యద్ హబీబుల్ల, పెరికల జేమ్స్, అంజి రెడ్డి, ఫిరంగిపురం, బేతపూడి గ్రామాల పీఏసీయస్ సొసైటీ ప్రెసిడెంట్లు బొడపాటి అంజిరెడ్డి, షేక్.ఖాజావలి, పీడీ. వెంకటరామిరెడ్డి, జిల్లా పంచాయతీ రాజ్ శాఖాధికార్లు బ్రహ్మయ్య, ఎంపీడీవో విలియమ్స్, తహశీల్దార్ డి.పద్మనాభుడు, సర్పంచ్ మేదాబాబు, వైకాపా నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రాలో సత్తా చాటిన విద్యార్థి

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి నియోజకవర్గంలో ఆంధ్రా క్రీడాపోటీలలో కొత్తపేటలోని ప్రియ దర్శిని డిగ్రీ కళాశాల విద్యార్థి కస్తూరి సాయిచరణ్ ప్రథమ బహుమతి గెలుచుకున్నాడు. మేనేజ్‌మెంట్ సభ్యులు సాయిచరణ్‌ను ప్రత్యేకంగా సత్కరించి, నగదు బహుమతి అందించి అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ చింతల శ్రీనివాస రావు, కళాశాల అధ్యక్షులు బొల్లి ముంత అమరేశ్వరరావులు మాట్లాడుతూ తమ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న సాయిచరణ్ రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలలో షటిల్ బ్యాడ్మింటన్ విభాగంలో ప్రథమస్థానంలో నిలిచి బహుమతి పొందడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బొల్లిముంత శివరామకృష్ణ, అధ్యాపకులు, పాల్గొన్నారు.

ఓటర్ల దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గ దర్శకాల ప్రకారం ఎస్ఎస్ఆర్ 2024 కు సంబంధించి అన్ని ప్రక్రియలు పూర్తి చేసి జనవరి 22వ తేది ఓటర్ల తుది జాబితాను ప్రచురించడం జరిగిందని, తుది జాబితా ప్రచురణ అనంతరం అందిన దరఖాస్తులు, పెండింగ్‌లో వున్న దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాల్సి వుందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి, కమిషనర్ కీర్తీ చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి కే.చంద్రశేఖరరావు తో కలసి ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ బిఎల్‌ఓ లు క్షేత్ర స్థాయిలో ఇంటింటికి వెళ్ళి ఓటర్ వెరిఫి కేషన్ చేయాలని, బిఎల్‌ఓలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఓటరు నమోదు ప్రక్రియలో అవకతవకలకు పాల్పడినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరిని ఓటర్ల జాబితాలో చేర్చేందుకు అవస రమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలె క్టర్లు రవీంద్రరావు, లక్ష్మీ కుమారి, ఆర్డీవో శ్రీఖర్ అధికారులు పాల్గొన్నారు.

సీఎం జగన్ ఔదార్యానికి పొదుపు సంఘాల మహిళలు నిరాజనాలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఔదార్యానికి పొదుపు సంఘాల మహిళలు నీరాజనాలు పలుకుతున్నారని నగర మేయర్ మనోహర్ నాయుడు, ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్.నూరి ఫాతిమా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'వైఎస్సార్ ఆసరా' 4వ విడత పంపిణీ కార్యక్రమం తూర్పు నియోజకవర్గంలో 8వ వార్డు పాతగుంటూరు ఆంజనేయ స్వామి గుడి నందు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ జగన్ ఎన్నికల ముందు చెప్పిన విధంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నేరుగా నిధులను అక్కా చెల్లెమ్మలు ఖాతాల్లో జమ చేసిందన్నారు. మహిళల పేరిట బ్యాంకుల్లో అప్పు మొత్తం రూ. 25,570.80 కోట్లను ఆసరా పథకంలో భాగంగా నాలుగు విడతల్లో అందజేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఆమె తెలిపారు, రానున్న ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని పేర్కొన్నారు. అనంతరం ఆసరా పథకం కింద మంజూరు చేసిన చెక్‌లను వారు మహిళా సంఘాలకు అందజేశారు. అనంతరం సీఎం వైఎస్ జగన్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు, 8వార్డు కార్పొరేటర్ యర్రి ధనలక్ష్మి, సాయి, 8వార్డు ప్రెసిడెంట్ పుల్లా కిషోర్ బాబు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టెక్స్‌టైల్స్ టెక్నాలజీ కోర్సులతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

- రాష్ట్ర చేనేత జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి సునీత

విశాలాంధ్ర-గుంటూరు : టెక్స్‌టైల్స్ టెక్నాలజీ కోర్సులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, విద్యార్థులు ఈ కోర్సులను ఎంచుకోవటం ద్వారా తక్షణం ఉపాధి పొందవచ్చని రాష్ట్ర చేనేత జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి కె.సునీత తెలిపారు. టెక్స్‌టైల్స్ కోర్సులపై అవగాహన కోసం గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి కె.సునీత మాట్లాడుతూ ఆశాజనకమైన అవకాశాలను దృష్టిలో ఉంచుకుని, టెక్స్‌టైల్స్ రంగంలో వృత్తిని ఎంచుకునేలా విద్యార్థులను ప్రేరేపించడం ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. టెక్స్‌టైల్స్ రంగంలో విస్తారమైన అవకాశాలను నొక్కి చెబుతూనే వివిధ కోర్సులను అన్వేషించమని విద్యార్థులకు సూచించారు. ఒక వైపు నిరుద్యోగం, మరోవైపు ఇతర రంగాలలో తొలగింపుల సవాళ్ల నేపథ్యంలో వస్త్ర పరిశ్రమలో విద్యార్థులకు తక్షణ ఉద్యోగం అందుబాటులో ఉందన్నారు. టెక్స్‌టైల్స్‌లో భవిష్యత్తుకు గేట్‌వే అయిన ఆంధ్రప్రదేశ్ పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌కు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇంజనీరింగ్, మెడిసిన్ కోర్సుల కంటే టెక్స్‌టైల్ కోర్సులను అభ్యసించటం వలన వెంటనే ఉద్యోగాలు పొందవచ్చన్నారు. రాష్ట్రంలో టెక్స్‌టైల్ పరిశ్రమలు 18,507 చిన్నవి, 147 భారీ పరిశ్రమలు ఉన్నాయన్నారు. టెక్స్‌టైల్ కోర్సులు అభ్యసించ టానికి రాష్ట్రంలో గుంటూరు, మడక శిరలో టెక్స్‌టైల్ టెక్నాలజీ పాలిటెక్నిక్ కళాశాలలు, విజ్ఞాన్‌లో టెక్స్‌టైల్ ఇంజనీరింగ్ కళాశాల అందుబాటులో ఉన్నాయన్నారు. పదవ తరగతి పాసైన తరువాత టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమో చేసే అవకాశం ఉంటుందని, దీనికి ఏపీ పాలిసెట్ ద్వారా ఫిబ్రవరి, మార్చిలో నోటిఫికేషన్ జారీ చేసి మే నెలలో పరీక్ష నిర్వహించటం జరుగుతుందన్నారు. పదవ తరగతి సిలబస్‌పై జరిగే ఈ పరీక్షలో 35 శాతం మార్కులు వస్తే టెక్స్‌టైల్ టెక్నాలజీ కోర్సులలో సీటు సాధించవచ్చన్నారు. గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు సైతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇంజనీరింగ్, మెడిసిన్ కోర్సులే కాకుండా టెక్స్‌టైల్, ఇతర కోర్సుల గురించి పూర్తి స్థాయిలో నిరంతరం అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ టెక్స్‌టైల్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపల్ మహమ్మద్, టెక్స్‌టైల్ అసోసియేషన్ ప్రతినిధులు రఘురామిరెడ్డి, జోతిర్మయి టెక్స్‌టైల్స్ గ్రూప్ మాజీ జనరల్ మేనేజరు బి.వెంకటేశ్వర్లు, ఏటీఈ ఎంటర్‌ప్రైజెస్ సెల్స్ మేనేజరు ఎండీ ఖాదీర్ ఖాన్, అవర్స్ టెక్స్‌టైల్ డైరెక్టర్ ఎస్.నాగేశ్వరరావులు టెక్స్‌టైల్ టెక్నాలజీ కోర్సుల గురించి, ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై వివరించారు. రాష్ట్ర చేనేత జౌళి శాఖ అడిషనల్ డైరెక్టర్ ఏపీ పటేల్, జాయింట్ డైరెక్టర్ కె.కన్నబాబు, జోనల్ మేనేజరు బీమయ్య, ఏపీ టెక్స్‌టైల్స్ అసోసియేషన్ ఛైర్మన్ కోటిరావు, విజ్ఞాన్ విశ్వ విద్యాలయం సహాయ అచార్యులు శివ జగదీష్ కుమార్, డీఈఓ పి.శైలజ, సమగ్ర శిక్ష ఏపీసీ బి.విజయలక్ష్మీ, జిల్లా చేనేత, జౌళి శాఖ డైరెక్టర్ వనజ పాల్గొన్నారు.

ప్రజల హక్కుల పరిరక్షణకు అలుపెరగని ప్రజా యుద్ధనౌక 'గద్దర్'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రజల హక్కుల పరిరక్షణకు నిరంతరం అలుపెరగని పోరు సల్పిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ అని ఎస్‌బీఐ రిటైర్డ్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మేడిద బాబూరావు కొనియాడారు. కొన్ని తరాలుగా అసమానతలకు గురి కాబడు తున్న ప్రజలను తన ఆట పాటలతో చైతన్య పరిచారని పేర్కొన్నారు. ప్రజాకవి గద్దర్ 76వ జయంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ భవన్‌లో గద్దర్ జయంతి వేడుకలు భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించారు. పాగళ్ళ ప్రకాష్ మాట్లాడుతూ గద్దర్ ఉద్యమాలు కేవలం ఒక వర్గానికి చెందినవి కావని, అన్ని వర్గాల పేదల ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసి సహజ వాడుక భాషలో ప్రజలకు అర్థమయ్యే రీతిగా తన పాట..ఆటని ప్రజలకు అంకితం చేసిన ధన్యజీవి గద్దర్ అని కొనియాడారు. కార్యక్రమంలో భీమ్ సేన సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపు నీలాంబరం, దళిత ఉద్యమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు గంట ప్రభుదాస్, ఏపీ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జూపూడి శ్రీనివాస్, కొండపల్లి విల్సన్, పీపీ రమణ, కొరబండి బాబూరావు, అశోక్ పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష



విశాలాంధ్ర-తెనాలి : జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని జిల్లా మలేరియా అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్ తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం అన్నారు. పినపాడు సచివాలయం నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం బుధవారం జరిగింది. జనరల్ ఓ.పి.89, ఆప్తోమెట్రీషియన్ ఓపి 78మంది, గైనకాలజి ఓపి 60, జనరల్ మెడిసిన్ ఓపి 103 మందిని పరీక్షించి మందులు పంపిణీ చేశారు. అనంతరం కుష్టువ్యాధి నివారణకు చికిత్స విధానాలకు అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో డా. కారుమూరు హెలెన్‌నిర్మల, శ్రీకంఠ ఉమాకాంత్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ వినోద్, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, ల్యాబ్ టెక్నిషియన్స్, నర్సులు తదితరులు పాల్గొన్నారు.

పురపాలక సంఘ కార్యాలయము, తెనాలి

బహిరంగ వేలము నోటీసు

ఆర్.ఒ.సి.నెం. 87/2022/ఎ1. తేది. 24-1-2024

తెనాలి పురపాలక సంఘ పరిధిలోని దిగువ తెలిపిన షాపు రూములకు సంబంధించి బహిరంగ వేలము నోటీసు ఈ క్రింద తెలియజేయబడిన విధముగా ది. 07-02-2024 బుధవారము ఉదయం గం. 11.00లకు పురపాలకసంఘ కార్యాలయము నందు మున్సిపల్ కమిషనరుగారిచే గాని లేక వారి అనుమతి పొందిన మరి ఏ ఇతర అధికారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును.

వ. నెం.	వేలం నిర్వహణ అంశము పేరు	ప్రారంభ ధరావత్తు (రూ.)	దాఖలు చేయవలసిన సాల్వెన్సీ
1	శ్రీమతి ఆలమూరి విజయలక్ష్మి మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాపు నెంబర్ 05 (ఎస్.సి.) 25 సంవత్సరములు పూర్తి అయినందున	10,000/-	1,00,000/-

వేలం పాటలో పాల్గొనదలచిన వారు ముందుగా పై ప్రకటించిన విధముగా ధరావత్తు సొమ్ము, సాల్వెన్సీ ధ్రువపత్రము మరియు ఇ.సి. ధ్రువపత్రములు ముందుగా దాఖలుచేసి వేలములో పాల్గొనవలెను. సాల్వెన్సీ ధ్రువపత్రము లేనివారు సాల్వెన్సీ మొత్తమును నగదు రూపములో పురపాలక సంఘమునకు చెల్లించి పాటలో పాల్గొన వచ్చును. వేలం తేదీలు మార్పు చేయు విషయములో కమీషనర్ గారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములు కార్యాలయ పనివేళల యందు రెవిన్యూ సెక్షన్ నందు సంప్రదించి తెలుసుకొనవచ్చును.

కమిషనరు, తెనాలి పురపాలక సంఘము

గంజి చిరంజీవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుండి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అభ్యర్థి గంజి చిరంజీవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. వైసీపీ ఆధ్వర్యంలో మంగళ గిరిలో బుధవారం సాయంత్రం సామాజిక సాధికారత యాత్ర సందర్భంగా మంగళగిరి డిగ్రీ కళాశాల సమీపంలో బహిరంగ సభ జరిగింది. ఈ సభకు గంజి చిరంజీవి అధ్యక్ష వహించారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంత రావు మాట్లాడుతూ మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో నాలుగు పర్యాయ ములు పద్మశాలిలకు సీటు కేటాయించడం జరిగిందన్నారు. నాలుగు సార్లు విజయం సాధించడం జరిగిందన్నారు. మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ మంగళగిరిలో టీడీపీ తరపున నిలబడే లోకేషను ఓడించాలని పిలుపునిచ్చారు. మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ సామాజిక న్యాయం గురించి టీడీపీ నాయకులకు మాట్లాడే అర్హత లేదని అన్నారు. ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్ మాట్లా డుతూ రాష్ట్రంలో రెండు సిద్ధాంతాల మధ్య యుద్ధం జరుగుతుందని అన్నారు. మంగళ గిరి బీసీల అడ్డగా ఉందని బీసీల అభ్యర్థిని ఎస్సీ ఎస్టీ మైనార్టీలందరూ కలిసి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. బాపట్ల ఎంపీ నందిగం సురేష్ మాట్లాడుతూ సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత చంద్రబాబుకు లేదని అన్నారు. కర్నూలు ఎమ్మెల్యే ఆఫీస్ ఖాన్ మాట్లాడుతూ ధన బలంతో మంగళ గిరిలో ఓట్లు కొని గెలవాలనే ఉద్దేశంతో లోకేష్ ఉన్నారని, తగిన రీతిలో బుద్ధి చెప్పాలని కోరారు. ముందుగా కొత్త బస్టాండ్ సెంటర్ నుండి గాలిగోపురం మీదగా మెయిన్ బజార్, షాద్ సోడా సెంటర్, పూల మార్కెట్ సెంటర్, మిద్ది సెంటర్ మీదగా సభా ప్రాంగణం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో రాజ్యసభ సభ్యులు విజయ సాయిరెడ్డి, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, వైసీపీ నాయకులు చిల్లపల్లి మోహన్ రావు, పారేపల్లి మహేష్, మునగాల మల్లేశ్వరరావు, ఎండి ఫిరోజ్, ఎం సుధారాణి, పరిశీలకులు ఎన్ రాజనారాయణ, కోఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు విజయ్ సాయి రెడ్డి, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నేతలు మతిభ్రమించి మాట్లాడితే ఊరుకోం

విశాలాంధ్ర-పొన్నూరు : ఈ నెల 29న వల్లమూడిలో 'రా కదిలిరా' సభకు వచ్చిన ప్రజానీకాన్ని చూసి వైసీపీ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు దుయ్యబట్టారు. పొన్నూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీడీపీ నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్‌ను విమర్శించే స్థాయి అర్హత మీకు లేదని అన్నారు. పొన్నూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య దొంగే దొంగ దొంగ అని అరిచినట్లుగా వ్యవహరిస్తున్నాడని ఎద్దేవాచేశారు. దూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పాదయాత్రతో 700 ఎకరాలలో అక్రమ మైనింగ్ చేసి వేలాది కోట్ల రూపాయలు కిలారి దోచుకున్నాడని బయటపడిందని పేర్కొన్నారు. మైనింగ్ మాఫియా రంగును దూళిపాళ్లకి పులిమి తప్పించుకోవాలని చూస్తున్నాడని, ఒక వేలు నువ్వు చూపిస్తే 4 వేళ్ళు నీ వైపు చూపిస్తున్నాయని తెలుసుకోవాలని సూచించారు. సంగం డెయిరీ గురించి ఏం తెలుసని మాట్లాడుతున్నావు రోశయ్య.. అది రైతులకు సంబంధించిందని రూ.100 కోట్ల సంగం డెయిరీ టర్నవర్‌ను రూ.1100 కోట్ల స్థాయికి తీసుకువచ్చింది ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్‌రే అనేది జగమెరిగిన సత్యమని అన్నారు. పట్టణ టీడీపీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, కాపు నాయకుడు చలమ శెట్టి సీతారామయ్య, మహిళా నాయకులు పోలవరపు రత్నకుమారి మాట్లాడారు.

గుంటూరు పార్లమెంట్ దళిత క్రైస్తవులకు కేటాయించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: 1950 నుండి క్రైస్తవ మతం తీసుకున్న, ముస్లిం మతం తీసుకున్న ఎస్సీలకు అన్యాయం జరుగుతుందని, 70 సంవత్సరాలుగా తమకు ఎస్సీ హెూదా కల్పించాలని దేశ రాజధాని ఢిల్లీలో అనుదినం ఉద్యమం చేస్తున్న, ఇప్పటివరకు న్యాయం జరగలేదని, ఈ సమస్యను పరిష్కరించుకునేందుకు, రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో మూడు లోకసభ స్థానాలను దళిత క్రైస్తవులకు కేటాయించాలని ప్రధానంగా గుంటూరు లోకసభ స్థానాన్ని దళిత క్రైస్తవులు అత్యధికంగా సుమారు 21 శాతంగా ఉన్న దళిత క్రైస్తవులకు కేటాయించాలని ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ గొల్లమూడి రాజా సుందర బాబుతో పాటు, గుంటూరు నగర పాస్టర్ల అసోసియేషన్, ఐక్య (ఆల్ ఇండియా క్రిస్టియన్ యూత్ అసోసియేషన్) నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక అంబేద్కర్ భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో రాజ సుందరబాబు మాట్లాడుతూ ఎన్నికవుతున్నా లోక్సభ సభ్యులందరూ దళిత క్రైస్తవుల సమస్య. బీసీలు సమస్య. ఎస్సీ ఎస్టీ చట్టాన్ని రాజ్యాంగంలో తొమ్మిదో షెడ్యూల్లో చేర్చటం తదితర సమస్యల పైన మాట్లాడుకుండా, ఎన్నికైన లోకసభ సభ్యులు తమ సొంత వ్యాపారాలు చేసుకుంటూ ప్రజలకు నష్టం కలిగించారని విమర్శించారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు గుంటూరు లోకసభ స్థానాన్ని దళిత క్రైస్తవులకు ఇవ్వకుంటే అన్ని లోకసభ స్థానాల్లోనూ దళిత క్రైస్తవులే స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తారని హెచ్చరించారు. పాస్టర్ పేరు పోగు సురేష్ జేమ్స్, దొక్కా జార్జి, ఐక్య నాయకులు గద్దం సురేష్ గోరపాటి అజయ్, రాయపూడి చిన్నరాజు, రాయపూడి మరియదాసు, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ పరిధిలోని గ్రామాలను నోటిపై చేయండి



విశాలాంధ్ర-గుంటూరు : ఏపీఎన్జీఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు, కార్యదర్శి శెట్టిపల్లి సతీష్ కుమార్‌లు జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల రెడ్డిను బుధవారం ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవల తాడేపల్లి, మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేయు చున్న ఉద్యోగులకు ఇంటి అద్దె అలవెన్స్ 12 శాతం నుంచి 16 శాతం పెంచిన సంగతి వివరిస్తూ తాడేపల్లి, మంగళగిరి ప్రాంతం నుంచి 8 కిలోమీటర్ల పరిధిలో ఉన్నటువంటి గ్రామాలను నోటిపై చేసినట్లయితే సంబంధిత గ్రామాలలో పనిచేసే ఉద్యోగులకు ఇంటి అద్దె అలవెన్స్ 16 శాతం క్లైమ్ చేయుటకు అవకాశం ఉందని తెలిపారు. ఆ గ్రామాలను నోటిఫై చేయాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ స్పందిస్తూ వెనువెంటనే తాడేపల్లి, మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వచ్చే గ్రామాలను నోటిఫై చేస్తామని చెప్పినట్లు నాయకులు వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.వెంకటరెడ్డి, డి.నాయక్, సంయుక్త కార్య దర్శి కె.శ్రీనివాసరావు, మహిళా సంయుక్త కార్యదర్శి కె.శివజ్యోతి, కోశాధి కారి ఎల్.శ్రీధర్ రెడ్డి, నగర అధ్యక్షులు ఎస్‌పీఎస్ సూరి, మహిళా విభాగం జిల్లా కన్వీనర్ కె.లక్ష్మీ రమ్య, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు కె.మురళీకృష్ణ, దుర్గారావు పాల్గొన్నారు.

నాలుగు రాష్ట్రాల్లోని 62 కొత్త మార్కెట్లలో ఐకియా డోర్‌స్టెప్ డెలివరీ సేవలు

విశాలాంధ్ర-గుంటూరు: ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన స్వీడిష్ ఓమ్ని చానెల్ గృహోపకరణాల రిటైలర్ ఐకియా, తమ ఈ-కామర్స్ డెలివరీలను మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 62 జిల్లాల్లో వేల సంఖ్యలో పిన్ కోడ్‌లకు ప్రారంభించినట్లు వెల్లడిం చింది. ఐకియా స్టోర్‌ల వద్ద షాపింగ్ చేయడానికి సమీపంలోని నగరాలు, పట్టణాల నుండి వస్తోన్న వేలాది మంది కస్టమర్‌ల ఉత్సాహం, డిమాండ్, సందర్శనలను చూస్తూనే ఉన్నందున ఈ సేవల విస్తరణ జరిగింది. కస్టమర్‌లు ఐకియా యాప్‌ని ఉపయోగించి తమకు ఇష్టమైన ఉత్పత్తులను కొనుగోలు చేయవచ్చు.

విశాలాంధ్ర

గుంటూరు జిల్లా

మాట నిలబెట్టుకున్న ప్రభుత్వమిది... ఆశీర్వదించండి

- మంత్రి అంబటి రాంబాబు



విశాలాంధ్ర-సత్తెనపల్లి:ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నాలుగు విడతలలో డ్వాక్రా రుణమాఫీ చేసి... మాట నిలబెట్టుకున్న ప్రభుత్వాన్ని.. మహిళలు ఆశీర్వదించాలని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు అన్నారు. సోమవారం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో జరిగిన పట్టణ, రూరల్ మండలాల పొదుపు సంఘాల ఆసరా వారోత్సవాలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా అక్కాచెల్లెమ్మలకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మంత్రి అంబటి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గత ఎన్నికల సమయంలో రైతు, డ్వాక్రా రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చి హామీని చెత్తలో పడేసి దుర్మార్గపు పాలన చేశారని విమర్శించారు. ఒక్క జగన్‌మోహన్ రెడ్డి మాత్రం ఇచ్చిన మాట మేరకు రూ. 25,750 కోట్లను డ్వాక్రా రుణమాఫీ చేసి అక్కా చెల్లెమ్మల వద్ద ఓటు అడిగే హక్కు సాధించారన్నారు. మహిళలు మీరు రానున్న ఎన్నికల్లో రెండు బటన్‌లు ఒకటి ఎంపీ అభ్యర్థికి, మరొకటి ఎమ్మెల్యే అభ్యర్థికి నొక్కి ఇక్కడ సన్ను రాష్ట్రంలో జగన్‌మహన్ రెడ్డిని గెలిపిం చాలన్నారు. అనంతరం పట్టణంలోని 702 సంఘాలలో 6936 మంది సభ్యులకు గాను రూ. 5.68 కోట్లు, రూరల్ మండల పరిధిలోని 1318 సంఘా లకు చెందిన 12,859 మంది సభ్యులకు గాను రూ.10.91 కోట్ల ఆసరా నమూనా చెక్కులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గుంటూరు ఏఎంసీ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ యువతకు లబ్ధి చేకూరే విధంగా ప్రణాళికలు రూపొందించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నిరుద్యోగులైన మైనార్టీ యువతకు లబ్ధి చేకూరే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించాలని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఖాజావలి డిమాండ్ చేశారు. మంగళగిరి రోడ్డులో ఉన్న ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఖాజావలి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా యువతకు ఎటువంటి స్వయం ఉపాధి పథకాలు లేనందున ముస్లింలలో నిరుద్యోగం మరింత పెరిగిందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. సీఎం జగన్ రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాల వల్ల కొంత మేలు జరుగుతున్నప్పటికీ యువతకు ఎటువంటి మేలు జరగటం లేదని, గతంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ్యులైన యువతకు బ్యాంకు లింకేజీ పథ కాలు అమలు చేయడంతో పాటు మైనార్టీలలో ఉన్న డ్రైవర్లకు ఆటోలు కార్లు కూడా బ్యాంకుల ద్వారా మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ వారు అందించే వారని పేర్కొన్నారు. కానీ గత ఐదు సంవత్సరాలుగా మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందని, ఒక్క పథకం కూడా కార్పొరేషన్ ద్వారా అమలు చేయలేదని అన్నారు. రానున్న ఎన్నికల అనంతరం ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన మైనార్టీ యువత కోసం ప్రత్యేకమైన పథకాలను రూపొందించాలని ఆయన కోరారు. పథకాలన్నీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అమలు జరిగే విధంగా చూడాలని ఖాజావలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులపై కేసు కొట్టివేత

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్ర వ్యాప్తంగా బైజూస్ సంస్థ యాజమాన్యం విద్యార్థుల తల్లి దండ్రుల వద్ద నుంచి కోచింగ్ పేరుతో లక్షలాది రూ.లు వసూలు చేస్తున్నారని, బైజూస్ సంస్థ చేసుకున్న ఒప్పందాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేసుకోవాలని కోరుతూ గుంటూరు అరండల్‌పేటలోని బైజూస్ సంస్థ వద్ద శాంతియుతంగా నిరసన తెలిపిన ఏఐవైఎఫ్-ఏఐఎస్ఎఫ్ నాయకులపై రాష్ట్ర ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టింది. దీనిపై గుంటూరు 5వ నెంబర్ కోర్టులో న్యాయమూర్తి కేసు విచారించి ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ వలి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మహంకాళి సుబ్బారావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పాశం వెంకటేష్, నాయకులు మద్దినేని కిరణ్ బాబు, జి.శివలపై కేసును కొట్టివేస్తూ బుధవారం తీర్పు ఇచ్చారు.

తగ్గిన మిర్చి దిగుబడి

విశాలాంధ్ర-తాడికొండ : ఈ ఏడాది మిర్చి రైతుల ఆశ నిరాశ అయ్యింది ఏటా మాదిరి గానే ఈ ఏడాది కూడా మండలంలో రైతులు మిర్చి పంటను విస్తారంగా సాగు చేశారు. మండలంలో 7,500 ఎకరాల పైబడి రైతులు మిర్చి పంటను సాగు చేస్తున్నారు. అయితే అతివృష్టి, అనావృష్టి వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడం ఆశించని మేర వర్షాలు రాకపోవడం సాగర్ జలాలు అందుబాటులోకి రాకపోవడం డిసెంబర్‌లో వచ్చిన వర్షాల నేపథ్యంలో పంట దిగుబడి గణనీయంగా తగ్గింది. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉంటే ఎకరాకు 35 నుంచి 40 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. ఈ ఏడాది ఎకరాకు పది క్వింటాళ్ల కంటే దిగుబడి రాని పరిస్థితి నెలకొంది. ఎకరాకు లక్ష రూపాయలు నష్టం వచ్చిందని రావెల గ్రామానికి చెందిన బొంత వెంకటేశ్వర్లు అనే రైతు తెలిపారు. ఎకరాకు పది క్వింటాళ్ల దిగుబడి వచ్చిన 5 క్వింటాళ్లు తాలు కాయలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాలు కాయలు క్వింటా రూ.5 వేల నుంచి రూ.8 వేల వరకు కొనుగోలు చేస్తున్నారు. సాధారణ రకం క్వింటా రూ.8 వేల నుంచి రూ.12 వేల వరకు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. పెట్టిన పెట్టుబడులు సైతం రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన UNION BANK OF INDIA, PRATHIPADU BRANCH వారి సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నాక్లయింటు వద్దకు గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు (మం&గ్రా) కాపురస్తులు మిరియాల సత్యనారాయణ బాబు, S/o.లేటు నారాయణ స్వామి గారు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ది.27-06-2017న దఖలు దస్తావేజు నెం.2802/2017 యస్.ఆర్.ఓ. ప్రత్తిపాడుగా దఖలు పొంది, అట్టి ఆస్తిని సర్వహక్కులతో అనుభవించుచూ సదరు ఆస్తిపై ఋణం కొరకు నాక్లయింటును సంప్రదించి యున్నారు. సదరు ఆస్తికి చెందిన ఒరిజినల్ లింకు దస్తావేజు నెం.1227/1975(మిరియాల నారాయణ స్వామిగారి పేరుతో) యస్.ఆర్.ఓ. ప్రత్తిపాడుగల దస్తావేజు పోయినవని, సదరు విషయమై ప్రత్తిపాడు పోలీసు వారికి ఫిర్యాదుచేసి సదరు పోలీసువారి వద్దనుండి ది.23-11-2023న నాన్‌ట్రేసబుల్ సర్టిఫికేట్ నెం.MLD012300377858గా పొందియున్నానని తెలియజేసియున్నారు. కావున సదరు షెడ్యూలు ఆస్తిపై గాని, పోయిన దస్తావేజుపై గాని, మంజూరుచేయు ఋణముపై గాని ఎవరికైన ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, సెక్యూరిటీలు, హక్కులు, వగైరాలు ఉన్నచో 7రోజుల లోపు వ్రాత పూర్వకంగా ఈక్రింది అడ్రస్‌కు తెలియ వేయవలెనని గడువు లోపల ఎటువంటి క్లయిములు తెలియజేయనిచో నిష్పేచి ఆస్తిగా భావించి లోనుమంజూరు చేయబడును మరియు గడువు అనంతరమువచ్చు ఆక్షేపణలు, వగైరాలు నాక్లయింటు హక్కులను బైండు చేయబడవు.

షెడ్యూలు:గుంటూరు డి॥,ప్రత్తిపాడు సబ్.డి॥ & పంచాయితీ ఏరియా, ప్రత్తిపాడుగ్రామ డి.నెం. 761/ఎలో డోర్.నెం.10-16కు సమీపమున చ.గ. 246లు, ఖాళీ స్థలమునకు హద్దులు. తూర్పు: మిరియాల అనసూర్యమ్మ వగైరాల జాయింటు బజారుహద్దు, అ.29-3లు,దక్షిణం:ఉదయగిరి భద్రయ్య దాబా, స్థలముహద్దు.అ.76లు.,పడమర: నామా బాలనాగేశ్వరి స్థలము హద్దు., అ.29లు., ఉత్తరం: కడియాల శ్రీదేవి, శ్రీనివాసరావు వగైరాల ఇళ్లు,స్థలం హద్దు. అ.76లు.

ప్రత్తిపాటి ప్రభాకర రావు, అడ్వకేట్
ధన్వంతరీ నిలయం,పట్టాభిపురం,గుంటూరు. సెల్: 9849084919

CHANGE OF NAME

I, LAKKAKULA SARATH BABU S/o. L.N. Koteswara Rao, am the father of LAKKAKULA JOY (Minor son) (Old Name), resident of Door No.12-18-13/2, Muppirisetty Vari Veedhi, Kothapet, Guntur - 522001, Guntur District, A.P., have changed my son name to LAKKAKULA DHARAHAAS. Hereafter he will be called as LAKKAKULA DHARAHAAS for all purposes.

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటి, పెదపలకలూరు, తురకపాలెం, డోరు నెం.5-76/1రు కాపురస్తులు రాజవరపు శ్రీనివాసరావు గారి కుమారుడు రాజవరపు గోపి చంద్ (సెల్: 6304157453) అను నేను నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం. V3155356 ఒరిజినల్‌ను ది. 25-01-2024న నా ఇంటి నుండి పలకలూరు రోడ్డులోని ఫొటోస్టాట్ సెంటర్‌కు జిరాక్సు నిమిత్తం బైకుపై వెళ్ళుచుండగా మార్గమధ్యలో పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

పంట నమోదు పరిశీలన : జిల్లా వ్యవసాయాధికారి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : రైతులు సకాలంలో పంట నమోదు కార్యక్రమం పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళి చెప్పారు. మండలంలోని పసుమర్రు, లింగంగుంట్ల గ్రామాల్లో శనగ. పొగాకు పంటలను బుధవారం వ్యవసాయాధి కారులతో కలసి పరిశీలించారు. పంట నమోదు నిర్ణీత సమయంలో జరగాలని తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన పంట నమోదును రికార్డుల వారీగా పంట పొలాలను పరిశీలించారు. పంట నమోదు వలన కలిగే ఉపయోగాలను క్షేత్రస్థాయిలో రైతులకు వివరించారు. సిబ్బందికి సూచనలు, సలహాలు అందజేశారు. సహాయ వ్యవసాయ సంచాలకులు మస్తానమ్మ, ఇన్‌చార్జ్ ఏవో హరిప్రసాద్, ఏఈవో జీపీ శ్రీనివాసరావు, వీఏఏలు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహణ

విశాలాంధ్ర-చిలకలూరిపేట : జగనన్న ఆరోగ్య సురక్ష ఒక వరం వంటిదని జిల్లా మలేరియా అధికారి రవీంద్రరత్నాకర్ చెప్పారు. పట్టణంలోని రజకకాలనీ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను రోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. యూపీహెచ్‌సీకు చెందిన డాక్టర్ జి.నాగ లక్ష్మి సాధారణ కేసులు, స్పెషలిస్టు వైద్యులు డాక్టర్ కృష్ణ చైతన్య ఎము కలు, కీళ్లకు సంబంధించిన కేసులు, డాక్టర్ బాగ్యమాల గర్భకోశ వ్యాధుల రోగులకు పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. మొత్తం 356 మంది రోగులు హాజరయ్యారు.ఏఎంవో వెంకటేశ్వర రావు, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఆర్సీహెచ్ నారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బైక్ ప్రమాదంలో పట్టుబడిన గంజాయి

విశాలాంధ్ర-యడ్లపాడు : పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం తిమ్మాపురం వద్ద జాతీయ రహదారిపై దాదాపు 108 కేజీల గంజాయి బుధవారం పట్టుబడింది. గుంటూరు వైపు నుంచి చిలకలూరిపేట వైపుకు వెళుతున్న రెండు బైకులు ఒకదానికొకటి ఢీకొని కిందపడతంతో రెండు ద్విచక్ర వాహనాల నుంచి బయటపడిన గంజాయి ప్యాకెట్లు రోడ్డుపై పడ్డాయి. సమీపంలో ఉన్న రోడ్ సేఫ్టీ వాహన డ్రైవర్ అప్రమత్తమై పోలీసులకు సమాచారం ఇవ్వటంతో వాహ నాలకు చెందిన ఇరువురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకొని 49 ప్యాకెట్లలో గల 107.9 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకు న్నారు. పోలీసుల విచారణలో ఇద్దరు యువకులలో ఒకరు చింతలపూటి విజయ్ కుమార్ హైదరాబాద్ కోటిలోని ప్రగతి కళాశాలలో జూనియర్ ఇంటర్ చదువుతున్నట్లు గుర్తించారు. మరో యువకుడు కిముడు శంకర్ విశాఖపట్నం సమీపంలో చింతపల్లి క్యాంపుకు చెందిన వ్యక్తిగా నిర్ధారణ అయినట్లు తెలిపారు. కాగా గంజాయి శ్రీకాకుళం జిల్లా పీలేరు ప్రాంతం నుంచి రవాణా అవుతున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలు త్వరలో వెల్లడించనున్నట్లు వివరించారు.

ఎంపీడీవో బదిలీ

విశాలాంధ్ర-శావల్యాపురం: సాధారణ ఎన్నికల్లో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారుల బదిలీలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. అందులో భాగంగా స్థానిక ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య ఉమ్మడి ప్రకాశం జిల్లాకు బదిలీ కేటాయించారని, వాటికి సంబంధించిన ఉత్తర్వులు బుధవారం అందాయని ఆయన తెలిపారు. మండలంలో 16 నెలల పాటు ప్రజలకు సేవలందించి అందరి మన్ననలను పొందిన పేరుమీన సీతారామయ్యను ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు బుధవారం ఆయనను కలిసి ఘనంగా పూలదండలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. సన్మానించిన వారిలో ఏపీవో కటారపు రామారావు, ఈవోపీఆర్డి సుగుణ, పంచాయతీ కార్యదర్శులు కోమటినేని అశోక్ చౌదరి, చింతా శ్రీనివాసరావు, ముంద్రు మనోహర్, దారివేముల రవీంద్ర, టిఏ బేబీ రోజా, గుప్తా, వరలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

దుర్గి ఎంపీడీవో ప్రకాశం జిల్లాకు బదిలీ

విశాలాంధ్ర-దుర్గి: దుర్గి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేస్తున్న కె.సమతావాణి ప్రకాశం జిల్లాకు బదిలీ అయ్యారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అధికారుల బదిలీల్లో భాగంగా ఎంపీడీవో ప్రకాశం జిల్లాకు బదిలీ కావడంతో బుధవారం దుర్గి ఎంపీడీవో కార్యక్రమంలో వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించి, ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్, ఏఓ శివప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ రాజు, ఏపీఓ చినవెంకటేశ్వర్లు,సర్పంచిలు చిన్నబాయి, నాయక్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ఏజీపీగా షేక్ బాలిషైద్

విశాలాంధ్ర-పెదకూరపాడు : సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరుగా సీనియర్ న్యాయవాది పెదకూరపాడు గ్రామానికి చెందిన షేక్ బాలిషైద్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పదహారు సంవత్సరాలుగా సత్తెనపల్లి కోర్టులలో ఆయన న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తు న్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు న్యాయవాదులు శాలు వాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. సీనియర్ న్యాయవాదులు ఇ.ఎల్లారెడ్డి, జొన్నలగడ్డ విజయ్ కుమార్, నరిశేటి వేణుగోపాల్, తదితరులు అభినందనలు తెలిపారు.

లేళ్ల అప్పిరెడ్డిని కలిసిన అనుముల వంశీకృష్ణ

విశాలాంధ్ర-తాడేపల్లి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎన్నికల ముందు గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఆదివాసీ మేధావుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు అనుముల వంశీకృష్ణ వైఎస్సార్ పార్టీ రాష్ట్ర నాయకులు సురేంద్రతో కలిసి వైసీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డిని కలిశారు. ఎన్నికల ముందు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే ఎరుకల, యానాది తెగల అభివృద్ధికోసం ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని చెప్పారని, నేటికీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అమలుకానందున అమలు చేయాలని కోరారు.

మహిళా సాధికారత కోరుకునే నాయకుడు మన జగనన్న

విశాలాంధ్ర వినుకొండ : స్థానిక బ్రహ్మనాయుడు కళ్యాణ మండపం నందు బుదవారం నిర్వహించిన వైయస్సార్ ఆసరా 4వ విడత సంబరాల్లో పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటితో పాటు వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొన్నారు. 73 స్వయం సహాయక సంఘాలకు 4 కోట్లకు పైగా 4వ విడత ఆసరా సహాయం చెక్కులను గ్రూపు సభ్యులకు అందజేశారు. మహిళా సాధికారత కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని, వైయస్సార్ ఆసరా పథకం ద్వారా అక్క చెల్లిమ్మల ఖాతా ల్లో నగదును జమచేస్తూ, వారి అభ్యున్నతికి దోహద పడుతున్నారని తెలిపారు. అలాగే నవరత్న పథకాల ద్వారా ప్రతి ఒక్క కుటుంబానికి లబ్ది చేరుకుస్తున్నారని గుర్తుచేశారు. దేశ చరిత్రలోనే 250 కోట్ల రూపాయ లను పథకాల రూపంలో ప్రజలకు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దని అన్నారు. అలాగే డ్వాక్రా అక్కచెల్లెమ్మలు తీసుకున్న రుణాలను మాఫీచేసి ఆడిన మాట తప్పని ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ నిరూపించుకున్నారు అని అన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నడూ చూడని అభివృద్ధి ని నేడు మనం చూస్తున్నామని ఇది అంతా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. మన పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ వినుకొండకు ఎనలేని సేవలు అందించారని, వారిని ఎప్పుడూ ఈ వినుకొండ మరవదని తెలిపారు. వినుకొండకు ఆసరా పథకం ద్వారా నాలుగున్నర కోట్లు రూ రావటం చాలా సంతోషకరమని, అందుకు గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. వినుకొండలో గతంలో అక్రమణలకు గురైన ఉన్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని, అర్హులైన 136 మంది లబ్ధిదారులకు పట్టాలను ఇస్తున్నట్లు తెలిపారు.

100 పడకల ఆసుపత్రి : వినుకొండ లో సరైన వైద్యశాల లేక మెరుగైన వైద్యం కోసం నరసరావుపేట, గుంటూరు లాంటి పెద్ద ఆసుపత్రికి వెళ్ళవలసివస్తుందని, ఈ సమస్యను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా వారు స్పందించి, వినుకొండలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణంకు అనుమతులు మంజూరు చేయటంతో పాటు నిధులు కూడా విడుదల చేశారని, అందుకు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలపై ఎస్టీయూ హర్షం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : గత ఐదేళ్లుగా నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులు ఎదురు చూస్తున్న డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల కోసం మంత్రివర్గ తీర్మానం చేయడం పట్ల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాస రావు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలోని సంస్థ కార్యాల యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 45 వేల ప్రభుత్వ మున్సిపల్ జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అనేకమార్లు చేసిన ప్రాతినిధ్యం మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించడం హర్షణీయమన్నారు. రెండేళ్ళలో 20 వేలకు పైగా టీచర్స్ రిటైర్ అవుతారని, ఇప్పటికే 15 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. మన బడి నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలను సర్వాంగ సుందర ముగా తీర్చిదిద్ది జీఓ నెంబర్ 117 ద్వారా 3, 4, 5 తరగతులను హైస్కూల్‌లో విలీనం చేయడం వల్ల నాడు-నేడు కార్యక్రమం ద్వారా ఖర్చు చేసిన డబ్బు వృధా అవుతుందని అన్నారు. పాఠశాలల విలీనం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వం రాబోయే విద్యా సంవత్సరం నుంచి విలీనం విరమించుకోవాలని ఎస్టీయూ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులు యాప్‌ల భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. బోధనకే సమయం కేటాయించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. పట్టణ అధ్యక్షుడు మేకల కోటేశ్వరరావు, కార్యదర్శి వఠ్యాన జయప్రకాష్, జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, జిల్లా కౌన్సిలర్ షేక్ జమీర్ బాషా, హనుమంతు నాయక్, ఐ.అంకమ్మరావు, వెంకటస్వామి, సాగర్ బాబు, ఏడుకొండలు, అట్లూరి శ్రీనివాసరావు, సొంలా నాయక్, టి.రాజేష్, ఫారీసా తదితరులు పాల్గొన్నారు.

బీసీలే వెన్నుముక

విశాలాంధ్ర-రెంటచింతల : తెలుగుదేశం పార్టీకి బీసీలే వెన్నుముకని మాచర్ల తెదేపా ఇన్‌చార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. బుధవారం రెంటచింతల పాస్టర్ ఐజాక్ స్వగృహంలో జరిగిన వివాహ వేడుకలో పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ బీసీ పార్టీ తెదేపాయేనని, తెదేపా ప్రభుత్వంలో బీసీలకు అందించిన సంక్షేమ పథకాలు వైకాపా ప్రభుత్వం కొనసాగించలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు గొంటు సుమంత్‌రెడ్డి, బోడపాటి రామకృష్ణ, చేర్రెడ్డి కృష్ణారెడ్డి, దళిత నేతలు ఐజాక్, సామ్యేల్, జ్ఞానయ్య, దానయ్య, సిల్వరాజ్, బాలఏసు, మునినాయక్, సిద్దయ్య, మూలి రాయప్పరెడ్డి, అప్పయ్య, గోగుల వెంకట్రామిరెడ్డి, మామిడి రవి పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు జగన్ ప్రభుత్వానికి చెంపపెట్టు

విశాలాంధ్ర-సత్తెనపల్లి: సుప్రీంకోర్టు తీర్పు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు అని మాజీ మంత్రి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కన్నా లక్ష్మీ నారాయణ అన్నారు. బుధవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పై పెట్టిన అక్రమ కేసుల్లో ఒకటైన ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో జగన్ రెడ్డి ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలిందన్నారు. చంద్రబాబు ముందస్తు బెయిల్ రద్దు చేయాలని ప్రభుత్వం వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసిందన్నారు. చంద్రబాబు నాయుడుని ఇబ్బంది పెట్టాలని చూస్తున్న ఈ జగన్ రెడ్డి ప్రభుత్వానికి సుప్రీంకోర్టు తీర్పు ఓ చెంపపెట్టని అన్నారు. అధికార గర్వంతో ప్రతిపక్ష నాయకుల మీద తప్పుడు కేసులు పెడుతూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తోన్న జగన్ రెడ్డి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అన్నారు. జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా సరే రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడు వెంటే ఉన్నారన్నారు. వైసీపీపై అసంతృప్తితో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు పార్టీని వీడుతున్నారన్నారు.

తుమ్మల వెంకట్రామయ్య సాహితీ పురస్కారం

విశాలాంధ్ర-తెనాలి : కవిగా, కథా రచయితగా, వ్యాసకర్తగా, విమర్శకునిగా, జర్నలిస్టుగా, బహుముఖ ప్రజ్ఞాశాలి తుమ్మల వెంకట్రామయ్య చిరస్మరణీయులని వక్తలు తమ ప్రసంగాలలో తెలిపారు. బుధవారం గుంటూరు జిల్లా అభ్యుదయ రచయితల సంఘం, కళలకాణాచి, తెనాలి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ప్రముఖ తెలుగు సంస్కృతి నాగరికత ప్రచారకులు డాక్టర్ ఆర్ బాబు వడ్లమూడికి తుమ్మల వెంకట్రామయ్య సాహితీ పురస్కార సభ గాంధీనగర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హాలులో జరిగింది. సభకు అరసం జిల్లా సమితి అధ్యక్షులు చెరుకుమల్లి సింగారావు అధ్యక్షత వహించారు. అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ మాట్లాడుతూ ఆర్థిక రాజకీయ సాంస్కృతిక సాహిత్యాంశాలపై ఆయన రాసిన వ్యాసాలు అభ్యుదయ పథంలో సాగి ప్రజలను చైతన్యవంతులుగా రూపొందించారన్నారు. తుమ్మల వెంకట్రామయ్య చాలా గడుసైన కవి, గొప్ప కవితా శక్తి గలవాడు అన్నారు. విప్లవాన్ని రమణీయంగా చెప్పగల మహోన్నతునిగా పేర్కొన్నారు. సాహిత్యోద్యమంలో జీవితాంతం ధ్రువతారగా వెలిగారని చెప్పారు. తెనాలి ప్రాంతంలో పెదపూడి వద్ద జరిగిన ప్రథమ అభ్యుదయ రచయితల సంఘ ప్రారంభంలో ప్రముఖ పాత్ర వహించారన్నారు. ప్రజా సమూహాలను ఉత్తేజపరిచేందుకు చైతన్యవంతులుగా తీర్చిదిద్దేందుకు రైతుకూలి గీతాలు రాశారని అవి నేటికి ప్రజానాట్యమండలి ద్వారా ప్రజల్లోకి వెళ్తున్నాయన్నారు. తెలంగాణా సాయుధ పోరాటం సమయంలో రాసిన పాట చిరస్మరణీయమన్నారు. అభ్యుదయ సాహిత్యోద్యమనేతగా అభ్యుదయ సాహిత్యోద్య మానికి నిరంతరం కృషి చేశారని చెప్పారు. అలనాటి ప్రజాశక్తి, విశాలాంధ్ర, అభ్యుదయ పత్రికలకు సంపాదక వర్గంలో ప్రముఖ పాత్ర వహించారన్నారు. సిరిరచయిత కళల కాణాచి వ్యవస్థాపక అధ్యక్షులు సాయిమాధవ్ బుజ్జా మాట్లాడుతూ తెనాలి ప్రాంతం సంగీత, సాహిత్య కళలకు నిలయంగా ఉందని, అలాంటి పట్టణంలో డా.వడ్లమూడి బాబు సామాజిక సేవలు, పేదలకు సహకారం అందించడం అభినందనీయమన్నారు. తెనాలిలో పుట్టిన అరసం శాఖోపశాఖలుగా ఇరు రాష్ట్రాలలో అభ్యుదయ సాహిత్యం కోసం కృషి చేస్తుందని భవిష్యత్తులో కూడా ఇది కొనసాగిస్తామని చెప్పారు. తుమ్మల అవార్డును బాబుకు అందించడం తెనాలికే గర్వకారణమన్నారు. దళిత విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి సాహిత్యం గొప్పతన్నాన్ని వివరించారు. అధ్యక్షత వహించిన సింగారావు మాట్లాడుతూ ఎగరాలి ఎగరాలి మన ఎర్రజెండా అనే గీతాన్ని రచించిన ప్రథమ కవి తుమ్మలని, అరసం, కళలకాణాచి సేవాతత్పరుడు బాబుకు తుమ్మల పురస్కారం చేయడం తమ అదృష్టంగా చెప్పారు. తుమ్మల వెంకట్రామయ్య విశాలాంధ్ర ప్రచురణాలయం బాధ్యతలు కూడా స్వీకరించి ఎనలేని కృషి చేశారన్నారు. నిబద్ధత గల సాహితీవేత్తగా కమ్యూనిస్టు పార్టీలో పూర్తి బాధ్యతలు నిర్వహించారన్నారు. ఇండో జి.డి.ఆర్. రాష్ట్ర అధ్యక్షునిగా అంతర్జాతీయ శాంతి సభల్లో పాల్గొన్నారని చెప్పారు. డా.ఆర్.బాబు వడ్లమూడిని అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరి శివప్రసాద్ డా.సాయిమాధవ్ బుజ్జా, కృపాచారి, ఫ్రీలాన్స్ జర్నలిస్టు హకీం జానీ, అరసం తెనాలి కార్యదర్శి కనపర్తి బెనహర్, అయినాల మల్లేశ్వరరావు, అరసం, కళలకాణాచి బృందం పూలమాలలతో సత్కరించారు. పలు సంస్థలు, మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు. డా.బాబు తనకు జరిగిన సత్కారానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ భవిష్యత్తులో తమ కార్యక్రమం, ప్రజలకు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు.

నియోజకవర్గ ఏఐఎస్‌ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులుగా తలారి డ్యానీ, మేకపోతుల నాగేశ్వరరావు

విశాలాంధ్ర-చిలకలూరిపేట : చిలకలూరిపేట నియోజకవర్గ ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీని మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన విద్యరంగ సదస్సు అనంతరం ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా తలారి డ్యానీ, ప్రధాన కార్యదర్శిగా మేకపోతుల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా సాయి నాయక్ మెగావత్, బొంతా అశోక్, సహాయ కార్యదర్శులుగా డి.జాన్ వెస్లీ, కౌశల్ నాగ వృద్ధి, కోశాధి కారిగా ఎం.ఫణి కుమార్, ఏరియా కమిటీ కార్యవర్గ సభ్యులుగా గుడిపల్లి జగదీష్, కంభంపాటి రత్నాకర్, టి.రాకేష్, దాసరి హేమంత్, 18 మంది కౌన్సిల్ సభ్యులతో కూడిన కమిటీని నూతనంగా ఎంపికయ్యారు. ఇందుకు చిలకలూరిపేట నియోజక వర్గంలోని వివిధ పాఠశాలలు, కళాశాలల నుంచి విద్యార్థులను ప్రతినిధులుగా తీసుకో వడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఏఐఎస్ఎఫ్ కమిటీ వారికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల నాసర్ జీ, చిలకలూరిపేట నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ, పార్టీ సీనియర్ నాయకులు రావిపాటి వెంకటేశ్వరరావు, పేలూరి రామారావు, గాత్రం భగత్ సింగ్, షేక్ ఖాదర్ వలీ, నాయుడు శివకుమార్, బొంతా భగత్ సింగ్ తదితరులు అభినందనలు తెలిపారు.

మహిళల సాధికారతే జగనన్న లక్ష్యం

విశాలాంధ్ర-గురజాల : రాష్ట్రంలో మహిళల సాధికారత, ఆర్థిక అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు. బుధవారం గురజాల నగర పంచాయతీ పరిధిలోని పలు అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యాక్రమాల్లో, మహిళలకు ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి పాల్గొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని జంగమహేశ్వరపురం గ్రామంలో 4, 5, 6, 8 వార్డులలో వైఎస్సార్ ఆసరా వారోత్సవాలను నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కమ్యూనిటీ హాల్‌ను, పలు సీసీ రోడ్లు, డ్రైన్లను ఎమ్మెల్యే కాసు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి సీఎం జగన్‌మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, నవరత్నాల పేరుతో ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉందని అన్నారు. 2014 ఎన్నికలలో చంద్రబాబు నాయుడు డ్వాక్రా రుణమాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చి రుణమాఫీ చేయకుండా మహిళలను మోసం చేస్తే.... జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ఒక్క గురజాల నగర పంచాయతీ పరిధిలోనే రూ.10.22 కోట్ల నగదు నేరుగా మహిళల ఖాతాలో అందజేశామని తెలిపారు. రానున్న ఆరు నెలల కాలంలో ప్రతి ఇంటికి మంచినీరు అందిస్తామని తెలిపారు. గత పాలకులు దోపిడీకి అడ్డాగా మార్చిన దూబచేరువును సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందని, వాకింగ్ చేసుకునేందుకు వాకింగ్ ట్రాక్, పిల్లలు ఆడుకునేందుకు పార్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మిగిలిన పనులను రానున్న రోజుల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పట్టణంలోని స్థానిక బ్రహ్మనాయుడి, దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి, బాబు జగజ్జీవన్ రావు విగ్రహాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఎనుముల మురళీధర్ రెడ్డి, నగర పంచాయతీ చైర్‌పర్సన్ పోలు పవన్ మై వీరారెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వర్లు(కేవీ), ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మ బుజ్జి, కుక్కమూడి అన్నారావు, సిద్దాడపు గాంధీ, జక్కా సత్యం తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి విజ్ఞాన్ మహోత్సవ్

విశాలాంధ్ర-గుంటూరు : విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతీయ స్థాయి విజ్ఞాన్ మహోత్సవ్‌కు ఏర్పాట్లు పూర్తయ్యాయని వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ బుధవారం తెలిపారు. కార్యక్రమంలో వైస్ చాన్సలర్ మాట్లాడుతూ విజ్ఞాన్ మహోత్సవ్ కార్యక్రమాన్ని నేటి నుంచి మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించనున్నామన్నారు. నేటి కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా చిందు యక్షజ్ఞానం ఆర్టిస్ట్ గడ్డం సామయ్య (పద్మశ్రీ అవార్డు గ్రహీత), ఇండియన్ మ్యూజిక్ కంపోజర్ రఘు కుంచె హాజరవుతారని, 3వ తేదిన జరిగే ముగింపు కార్యక్రమానికి ఇండియన్ నేషనల్ క్రికెట్ టీమ్ మాజీ సెలక్టర్, క్రికెటర్ ఎమ్మెస్కే ప్రసాద్ రానున్నారన్నారు. విజ్ఞాన్ మహోత్సవ్‌లో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాల నుంచి 50 వేల మంది విద్యార్థులు తరలిరానున్నారని వెల్లడించారు. మహోత్సవ్ పోటీల విజేతలకు రూ.15 లక్షలకు పైగా బహుమతులను అందజేస్తామని తెలిపారు. మూడు రోజుల పాటు నిర్వహించనున్న విజ్ఞాన్స్ మహోత్సవ్‌లో సినీతారలు సందడి చేయనున్నారు. 3న జరిగే ముగింపు కార్యక్రమానికి ఇండియన్ ఫిల్మ్ యాక్టర్ కిరణ్ అబ్బవరం, ఇండియన్ స్క్రీన్ రైటర్ బుర్రా సాయి మాధవ్‌లు విచ్చేయనున్నారు. ఈ నెల 16న విడుదల కాబోతున్న 'సుందరం మాస్టర్' సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా హీరో హర్ష చెముడు, హీరోయిన్ దివ్య శ్రీపాదలు 2వ తేదిన సందడి చేయనున్నారు.

75 ఈవెంట్ల నిర్వహణ: ఈ మహోత్సవ్‌లో మొత్తం 75 ఈవెంట్లను నిర్వహించనున్నారు. తొలుత నిర్వహించే స్పోర్ట్స్ మీట్‌లో వాలీబాల్, బాస్కెట్‌బాల్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, చెస్, అథ్లెటిక్స్, త్రోబాల్ తదితర క్రీడాంశాల్లో జాతీయస్థాయిలో విద్యార్థులకు పోటీలు ఉంటాయని, వీటితోపాటు కల్చరల్స్, లిటెరరీ, ఫైన్ ఆర్ట్స్, ఫ్యాషన్, మ్యూజిక్, డాన్స్, స్పాట్‌లైట్, థియేటర్ ఆర్ట్స్ తదితర రంగాలను కలుపుకుని సాంకేతిక, సాంస్కృతికాంశాల్లో జాతీయ స్థాయిలో పోటీలు ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

8న సమాజ్ వాది పార్టీ రాష్ట్ర స్థాయి బహిరంగ సభ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఫిబ్రవరి 8న క్రోసూరులో సమాజ్ వాది పార్టీ రాష్ట్ర స్థాయి బహిరంగ సభని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట సత్యన్నారాయణ మూర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సమాజ్ వాది పార్టీ 175 నియోకవర్గాల్లో పోటీ చేస్తుందని దానిలో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా సమాజ్ వాది పార్టీ కార్యకర్తలు, నాయకులను సిద్ధం చేస్తూ వారిలో ఉత్తేజాన్ని నింపేందుకు భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలియజేశారు. 10 వేల మందితో క్రోసూరులో నిర్వహిస్తున్న ఈ సభలో రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి తమ పార్టీ భవిష్యత్తు కార్యాచరణని రూపొందిస్తామని తెలిపారు. బడుగు బలహీన వర్గాల ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల అభివృద్ధి, అభ్యున్నత ధ్యేయంగా పనిచేసేందుకు సమాజ్ వాది పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. పార్టీ జనరల్ సెక్రెటరీ, సాంబశివరావు, సెక్రటరీ టీపీ యాదవ్, జోజిబాబు పాల్గొన్నారు.

విప్లవ తార 'గద్దర్'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రజా యుద్ధనౌక గద్దర్ పేరుపై ఒక కల్చరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని విశాలాంధ్ర విజ్ఞాన సమితి మాజీ జనరల్ మేనేజర్, ప్రముఖ విశ్లేషకులు, గూడవల్లి నాగేశ్వరరావు అన్నారు. గద్దర్ జయంతి సందర్భంగా స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో గద్దర్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గూడవల్లి నాగేశ్వర రావు మాట్లాడుతూ గద్దర్ ముద్రిత పాట లను పుస్తకాలుగా ముంద్రించే బాధ్యతను తెలంగాణ కొత్త ప్రభుత్వం స్వీకరించాలని కోరారు. గాయకులు, రచయిత కనగాల జయకుమార్ మాట్లాడుతూ తన ఆట, పాటలను పని ముట్లుగా చేసుకుని ప్రజలను చైతన్యవంతులను చేసిన విప్లవ తార గద్దర్ అని అన్నారు. జిల్లా రచయితల సంఘం కార్యదర్శి ఎస్ఎం సుభాని మాట్లాడుతూ కోట్లాది మంది ప్రజలను ప్రభా వితం చేసి తన ఆట, పాటల ద్వారా అందరి గుండెల్లో చెరగని ముద్ర వేసి వాటిని మనకు వదిలి వెళ్ళిపోయిన గద్దర్ పోరాట మని కొని యాడారు. శివ రామిరెడ్డి, రాజశేఖర్, సాయిబాబు, నారాయణ, చైతన్య పాల్గొన్నారు.



ఓటమితో విజయానికి బాటలు వేసుకోవాలి

విశాలాంధ్ర-ఈపూరు : క్రీడల్లో గెలుపొందిన వారు సంతోషంగా ఉంటారని, ఓడిన వారు కూడా బాధపడకుండా మరో ప్రయత్నం చేసి విజయం సాధించాలని ధన లక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకట రావు అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాలలో ఎంపీఈడి ప్రథమ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న కె.స్వాతి, బీపీఈడి విద్య అభ్యసిస్తున్న వి.అఖిల ఆల్ ఇండియా అంతర్ విశ్వ విద్యాలయ పోటీలలో పాల్గొని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ జట్టుకు ఎంపికయ్యా రని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు బుధవారం తెలిపారు. క్రీడలు భవిష్యత్‌పై ఆశను కలిగించి ఓటమి నుంచి విజయం సాధించేలా దోహదం చేస్తాయని, ఒక్కరు సాధించలేనిది నలుగురు కలిసి సాధించవచ్చని, అలాంటి టీమ్ స్పిరిట్ క్రీడలతోనే సాధ్యమవుతుందన్నారు. అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు ఎంపికైన తమ కళాశాల విద్యార్థినులను కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మేదరమెట్ల రామశేషగిరిరావు, అధ్యాపకులు ఆర్.బలరాం నాయక్, ఎం.దాసు, సిహెచ్ అరవింద్, ఎస్‌కే బాజి, కె.వంశీ తదితరులు అభినందించారు.

ఎంపీడీఓకు సన్మానం

విశాలాంధ్ర-దుర్గి : ఎన్నికల దృష్ట్యా ఎంపీడీఓ కె.సమతావాణి ప్రకాశం జిల్లాకు బదిలీ అయ్యారు. దీంతో ఆమె బుధవారం దుర్గి మండల పరిషత్ నుంచి రిలీవ్ అయ్యారు. ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్, కార్యాలయ సిబ్బంది ఎంపీడీఓకు సన్మాన కార్య క్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సమతావాణిను శాలువాలతో సన్మా నించారు. ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్ మాట్లాడుతూ ఎంపీడీఓ సమతావాణి అందరినీ కలుపుకుని ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాల సర్వేలను సకాలంలో పూర్తి చేయించి మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్ళారని కొనియాడారు. సన్మాన గ్రహీత సమతావాణి మాట్లాడుతూ నా 8 నెలల కాలంలో సహకరించిన ప్రజా ప్రతినిధులు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఏఓ శివప్రసాద్, ఏపీఓ చిన వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్‌రాజు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పద్మజా, నాగేంద్రమ్మ, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

రోగులను పరామర్శ

విశాలాంధ్ర-వినుకొండ : డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్ వినుకొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను సందర్శించటం జరిగింది. హాస్పటల్ నందు ఆరోగ్యశ్రీ క్రింద ఉచితంగా ఆపరేషన్ చేయించుకున్న రోగులను పరామర్శించి ఆరోగ్యశ్రీ కింద జరుగుచున్న శస్త్ర చికిత్సల గురించి ఆరా తీయడం జరిగింది. రోగులను వారి రావలసిన భోజన వసతులు ఉచితంగా ఆపరేషన్లు, వారికి అందుతున్న ఆసరా పథకం గురించి అడగటం జరిగింది. హాస్పటల్ నందు రోగులు అన్ని ఉచితంగా హాస్పటల్ వారు ఇస్తున్నారని, ఆసరా పథకం డబ్బులు డిశ్చార్జ్ అయ్యే రోజే వస్తున్నాయన్నారు. సౌకర్యాలు బాగా ఉన్నాయని హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ రజాక్‌ను అభినందించారు. ఆరోగ్యశ్రీ కింద ఎక్కువ కేసులు నమోదు అయ్యేవిధంగా ఆరోగ్య మిత్రా లకు, టీం లీడర్‌కు జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్ సూచనలు చేశారు. వారి వెంట ఆరోగ్య మిత్రాలు మాచర్ల బుజ్జి కాకాని అప్పారావు, టీం లీడర్ ప్రశాంతి, హాస్పటల్ హెడ్నర్స్ చిరంజీవిలు, స్టాఫ్ నర్స్ లక్ష్మి, డేటా ఎంట్రీ ఆపరేటర్ సాగర్, హాస్పటల్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

దేవాలయ నిర్మాణమును ప్రత్యేక బృందంచే పరిశీలన

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక కొండపైన వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతీ సమేత రామ లింగేశ్వర స్వామి దేవస్థానం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ పి. పరమేశ్వరప్ప, నిర్మాణమునకు బుధవారం స్టేట్ స్థాపతి. మోహన్, వారి బృందం పరిశీలన నిమిత్తం కొండపైన ప్రత్యేక పూజలు అనంతరం వినుకొండ పట్టణ అభివృద్ధి సేవా సంఘం సభ్యులతో కలిసి దేవాలయ నిర్మాణమును ప్రత్యేక బృందంచే పరిశీలించారు. దేవాలయము ప్రాచీన సంపద ఇటువంటి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకొని శరవేగంగా నిర్మాణ పను లను జరిపించడం చాలా గొప్ప విషయంగా పరిగణించారు. రామ లింగేశ్వర స్వామి దేవస్థానం దేశంలోని భూమధ్యరేఖకు 90 డిగ్రీల కోణంలో ఉంది చాలా విశేషమైనదిగా పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈవో కొల్లి. హనుమంత రావు, శివ, మోహన్, గంధం. బాలిరెడ్డి, పులిపాటి. రామారావు, మొలకా రామ తులసి రెడ్డి, జాజుల మాల్యాద్రి, కబ్బాయి, పాల్గొన్నారు.

మాకు న్యాయం చేయండి

విశాలాంధ్ర-కారంపూడి: మండలంలోని ఒప్పిచర్ల దళితులు న్యాయం చేయాలంటూ తహశీల్దార్ శ్రీనివాస్‌ను బుధవారం కలిశారు. వారంతా విలేకర్లతో మాట్లాడుతూ 337-3సీబీ సర్వే నెంబరులో రాళ్లగుట్ట పోరంబోకు 16.36 ఎకరాలు ఉంది. ఈ స్థలంలో కొన్ని దశాబ్దాల కాలంగా పశువులకు అవసరమైన గడ్డి వాములు, ఎరువదిబ్బలు వేసుకొని జీవిస్తున్నామన్నారు. కోట నాగ భూషణం అనే వ్యక్తి తనకు ప్రభుత్వం 2010లో డీకే పట్టా ఇచ్చారంటు ఆ స్థలంలో ప్లాట్లు వేసి అమ్ముతున్నారన్నారు. ఈ ప్రభుత్వ స్థలంలో కొంత భాగం ప్రాథమిక పాఠశాలకు కేటాయించారన్నారు. ఎంతో కాలంగా మా స్వాధీనంలో ఉన్న భూమిని ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని, ఇదెక్కడి అన్యాయమని ప్రశ్నించినవారిపై దౌర్జన్యం చేస్తున్నారని వారంత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తహశీల్దార్ స్థలాన్ని సర్వే చేయించి మాకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్ర మంలో కోట రాజమ్మ, మోదుగం పరిశుద్దం, మాచర్ల గ్రేసమ్మ, మాచర్ల సౌభాగ్యం, మాచర్ల మరియమ్మ, కోట మరియదాసు, పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక శ్రీమతి గంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు ఎన్.ఎస్.ఎస్, ఆర్.ఆర్.ఎస్ సంయుక్తంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నరసరావుపేట సహకారంతో స్వచ్ఛంద రక్తదాన శిబిరమును నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ కె. శ్రీనివాసరావు ప్రారంభించారు. శిబిరాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు రక్తదానం చేసి సాటి మానవులకు ప్రాణదాతలు అవ్వాలని ప్రతి విద్యార్థి రక్త వర్గీకరణ చేయించుకోవాలని ఉద్బోధించారు. కళాశాల ఎన్.ఎస్. ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి. అంజయ్య రెడ్ రిబ్బన్ క్లబ్ (ఆర్.ఎస్.ఎస్) కోఆర్డినేటర్ బి.ఆర్.కె. కిషోర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వినుకొండ బ్రాంచ్ చైర్మన్ బెల్లంకొండ ప్రసాద్ వారి బృందం విద్యార్థిని విద్యార్థులు అందరూ ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించారు. 150 మంది విద్యార్థులకు రక్త పర్గీకరణ నిర్వహించారు.

మహారాజశ్రీ గురజాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S. No. 41 / 2022
బిట్విన్ :
కొమ్మినేని పుల్లయ్య ...వాది.
మరియు
దావులూరి శ్రీనివాసరావు ...ప్రతివాది.
టు,
దావులూరి శ్రీనివాసరావు, S/o.లక్ష్మీనారాయణ R/o.పలిసాడు గ్రామం, గురజాల మండలం.
పై కోర్ట్ లో వాది మీపై దావా దాఖలు చేసి మీకు సమనులు ఎన్ని సార్లు పంపినను మీకు ముట్టనందున. శ్రీ కోర్ట్ వారు నోటీసులు నిమిత్తం ది.02-02-2024వ తేదీన వాయిదా రోజు ఉ॥ గం.10:30లకు పై కోర్ట్ వారి ఎదుట హాజరై మీకు అభ్యంతరాలు ఉన్న ఎడల తెలుపుకొన గలరు లేనిచో మీ పరోక్షమందున తీర్మానించగలరు.
వాయిదా తేదీ : 02-02-2024
కె.వి. నాగార్జున, వాది తరుపు న్యాయవాది
పల్నాడు జిల్లా. సెల్: 9966109194

మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S. No. 264 / 2015
బిట్వీన్ :
1)మొక్కరాల వెంకటరావు(డైడ్), 2) మొక్కరాల అంజమ్మ మరియు 4 వగైరాలు. ...వాదులు
మరియు
మొక్కరాల శేషగిరిరావు & 9 వగైరాలు ..ప్రతిదులు
టు,
డి-7: చెఋకూరి మంగమ్మ@ అలివేలు మంగమ్మ, W/o.శ్రీనివాసరావు, R/o. మాచర్ల (పోస్ & మం).
పై నెంబరు దావా యందు మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనుటకు శ్రీకోర్టువారు ది.05-02-2024 వ తేదీన వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉ॥గం॥10:30ని॥లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేని యెడల సదరు దావాను మీ పరోక్షమందున తీర్మానించబడును.
వాయిదా తేదీ : 05-02-2024
కె.వి. నాగార్జున, వాది తరుపు న్యాయవాది
పల్నాడు జిల్లా. సెల్: 9966109194